ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
ఆదిలాబాద్
జిల్లా వార్తలు



ఆదివారం 28 సెప్టెంబరు 2025





ఉట్నూర్‌లో ఏటీసీ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బొజ్జుపటేల్

ఆధునిక సాంకేతిక విద్యవైపు ప్రభుత్వం అడుగులు: ఎమ్మెల్యే బొజ్జు

ఉట్నూర్, సెప్టెంబరు27 (ఆంధ్రజ్యోతి): రూ.40కోట్లతో ఉట్నూర్ కేంద్రంగా కొమురంభీం ప్రాంగణంలో నిర్మించిన అడ్వాన్స్‌టెక్నాలజి సెంటర్‌ను ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జుపటేల్ అట్టహాసంగా ప్రారంభించారు. సీఎం రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌లో ఏటీసీలను వర్చువల్ పద్ధతిలో ప్రారంభించి హైదరాబాద్ నుంచి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఉట్నూర్‌లో జరిగిన కార్యక్రమానికి ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జుపటేల్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బుగుప్తా, ఏటీసీ ఇన్‌చార్జీ ప్రిన్సిపాల్‌శ్రీనివాస్‌రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో రూ.3700కోట్లతో 65ఏటీసీలు ఏర్పాటు చేసేలా కృషిచేశారన్నారు.

టెక్నాలజీ సెంటర్లను ప్రారంభించిన కలెక్టర్

ఆదిలాబాద్‌టౌన్: రాష్ట్రప్రభుత్వం నూతనంగా అందుబాటులోకి తెచ్చిన 65 అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను శనివారం హైదరాబాద్‌లోని మల్లెపల్లి ఏటీసీ సెంటర్ నుంచి మంత్రులు జి.వివేక్ వెంకటస్వామి, డి.శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదితరులతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి వర్చువల్ విధానం ద్వారా లాంఛనంగా ప్రారంభించారు. ఇందులో భాగంగా జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణసంస్థ(ఐటీఐ) ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటుచేసిన ఏటీసీ కేంద్రాలను కలెక్టర్ రాజార్షిషా గ్రంథాలయ ఛైర్మన్ మల్లెపూల నర్సయ్యతో కలిసి ప్రారంభించారు.









రికార్డులను పరిశీలిస్తున్న నరేందర్ రాథోడ్

ఆరోగ్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి : డీఎంహెచ్‌వో

నేరడిగొండ, సెప్టెంబరు27(ఆంధ్రజ్యోతి): వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డీఎంహెచ్‌వో డాక్టర్ నరేందర్ రాథోడ్, జిల్లా రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ అన్నారు. స్వస్త్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఏఎన్‌ఎంలు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో వైద్యాధికారి సద్దాం, వైద్య సిబ్బంది ఉన్నారు.

లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

ఉట్నూర్, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వంద మందికి మంజూరైన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జుపటేల్ శనివారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ జాదవ్ అమృతలాల్ పాల్గొన్నారు. అలాగే మండల కేంద్రంలోని హనుమాన్ మందిరం ఆవరణలో రూ.30లక్షలతో, పాత ఉట్నూర్ ప్రాంతంలోని రామమందిరం ప్రాంగణంలో రూ.28లక్షలతో మంజూరు చేసిన కళ్యాణ మండపం పనులకు భూమిపూజ చేశారు. కార్యక్రమాలలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బానోత్‌జయవంత్ రావు, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు లింగంపల్లి చంద్రయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్, తదితరులున్నారు.

రైతుల సమస్యలను పరిష్కరించాలి

ఆదిలాబాద్‌రూరల్, సెప్టెంబరు27(ఆంధ్రజ్యోతి): కేంద్రప్రభుత్వం పత్తి దిగుమతులపై ఉన్న 11శాతం పన్నును రద్దు చేయడాన్ని వ్యతిరేకిస్తూ తెలంగాణ రైతుసంఘం, సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆదిలాబాద్ పట్టణంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ మాట్లాడుతూ పత్తి దిగుమతులపై 11శాతం పన్నును రద్దు చేయడంతో రైతులకు ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు. ధర్నాలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు స్వామి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లంక రాఘవులు, సీఐటీయూ నాయకులున్నారు.

కలెక్టర్‌కు టీఎన్జీఓస్ నాయకుల సన్మానం

ఆదిలాబాద్‌రూరల్, సెప్టెంబరు27 (ఆంధ్రజ్యోతి): భూగర్భ జలాల వృద్ధికి కృషి చేసినందుకు జల్ సంచయ్.. జన్ భాగీదారీ పథకంలో జాతీయస్థాయిలో అవార్డుదక్కిన నేపథ్యంలో శనివారం కలెక్టర్‌ను టీఎన్జీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. ఉద్యోగుల సమిష్టి కృషితోనే జిల్లాకు అవార్డు వచ్చిందని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్, టీఎన్జీఓ జిల్లా అధ్యక్షులు నంద అశోక్, ప్రధాన కార్యదర్శి ఎ.నవీన్ కుమార్ ,రాష్ట్ర బాధ్యులు తీర్మలు రెడ్డి, రాజేశ్వర్, తాలూకా బాధ్యులు అరుణ్, దత్తు శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్‌ల అమలుపై

కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

ఆదిలాబాద్‌రూరల్, సెప్టెంబరు27(ఆంధ్రజ్యోతి): బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లను అమలు చేయడం పట్ల కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత నివాసం వద్ద నేతలు సంబరాలు జరిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఫ్లెక్సీకి పాలతో అభిషేకం చేశారు. కార్యక్రమంలో అల్లూరి సంజీవ్‌రెడ్డి, అంబకంటి అశోక్, తదితరులు ఉన్నారు.



సీఎం ఫ్లెక్సీకి పాలతో అభిషేకం చేస్తున్న నాయకులు



హాజరైన అధికారులు, రాజకీయ పార్టీల నేతలు



డ్రా ద్వారా రిజర్వేషన్ ఖరారు చేస్తున్న కలెక్టర్

రిజర్వేషన్ల లెక్క తేలింది

- ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపీ, సర్పంచ్ రిజర్వేషన్లు ఫైనల్
- 42 శాతం రిజర్వేషన్‌తో బీసీలకు పెరిగిన స్థానాలు
- ఏడేళ్ల తర్వాత ఉట్నూర్ గ్రామ పంచాయతీకి ఎన్నికలు
- ఏ క్షణంలోనైనా ఎన్నికల షెడ్యూల్ విడుదలకు అవకాశం
- గెలుపే లక్ష్యంగా ఆశావహ నేతల ప్రయత్నాలు
- ఎన్నికల నిర్వాహణకు అధికార యంత్రాంగం సర్వం సిద్ధం
- గ్రామాల్లో మొదలైన స్థానిక ఎన్నికల హడావుడి

ఆదిలాబాద్, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికలకు సిద్ధమవుతోంది. ఇందుకు జిల్లా అధికారులు ముమ్మర కసరత్తు చేసి రిజర్వేషన్ల లెక్కతేల్చారు. శనివారం జడ్పీ సమావేశ మందిరంలో కలెక్టర్ రాజార్షిషా సమక్షంలో అధికారికంగా వార్డు, సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపీ రిజర్వేషన్లను ఖరారు చేస్తూ గజిట్‌ను విడుదల చేశారు. గత కొద్దిరోజులుగా రిజర్వేషన్లపై జోరుగా ప్రచారం సాగుతున్నా.. ఎట్టకేలకు లెక్కతేలిపోయింది. దీంతో స్థానిక ఎన్నికల సందడి వాతావరణం మొదలైంది. జిల్లాలోని 473 గ్రామ పంచాయతీల రిజర్వేషన్లు ఖరారయ్యాయి. అలాగే 3870 వార్డు స్థానాలు, 168 ఎంపీటీసీ స్థానాలు, 20 జడ్పీటీసీ, 20 ఎంపీపీ స్థానాలకు రిజర్వేషన్లను ఫైనల్ చేశారు. రిజర్వేషన్ల లెక్క తేలడంతో ఆశావహ నేతలు స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. గత రిజర్వేషన్లకు భిన్నంగా ఈసారి రిజర్వేషన్లను ఖరారు చేయడంతో ఆశావహ నేతల అంచనాలు తలకిందులవుతున్నాయి. స్థానిక ఎన్నికల్లోపోటీ చేసేందుకు ఆసక్తి చూపిన రిజర్వేషన్లు కలిసి రాక పోవడంతో పలువురు నేతలు తీవ్ర నిరాశకు గురవుతున్నా రు. గత్యంతరం లేని పరిస్థితుల్లో తమ అనుచరులను గెలిపించుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. శనివారం రాత్రి వరకు సర్పంచ్, వార్డు స్థానాల రిజర్వేషన్ల పై అధికారులు కసరత్తు చేసిన స్పష్టత రాకపోవడంతో ఆదివారం సర్పంచ్, వార్డు రిజర్వేషన్లను అధికారికంగా ప్రకటించే అవకాశం కన్పిస్తోంది. అయితే అనుకున్న గడువులోగా ఎన్నికలు పూర్తయితే అక్టోబర్ మాసంలోనే కొత్త (మిగతా 6వ పేజీలో)

మొత్తం మండలాలు	21
ఎంపీటీసీల సంఖ్య	168
జడ్పీటీసీల సంఖ్య	20
ఎంపీపీల సంఖ్య	20

గ్రామ పంచాయతీలు	473
వార్డుల సంఖ్య	3870
మొత్తం ఓటర్లు	4లక్షల 47వేల 135
మహిళ ఓటర్లు	2లక్షల 28వేల 436
పురుష ఓటర్లు	2లక్షల 18వేల 683
ఇతరులు	16 మంది

జిల్లాలో జడ్పీటీసీ, ఎంపీపీల రిజర్వేషన్ల వివరాలు

మండలం	జడ్పీటీసీ రిజర్వేషన్	ఎంపీపీ రిజర్వేషన్
ఆ.రూరల్	ఎస్టీ మహిళ	ఎస్టీ మహిళ
బ.హత్నూర్	ఎస్టీ జనరల్	ఎస్టీ జనరల్
బేల	ఎస్టీ జనరల్	జనరల్
బోథ్	ఎస్టీ జనరల్	బీసీ మహిళ
గు.హత్నూర్	ఎస్టీ జనరల్	ఎస్టీ మహిళ
సాత్నాల	ఎస్టీ మహిళ	ఎస్టీ మహిళ
సోనాల	ఎస్టీ మహిళ	ఎస్టీ జనరల్
తలమడుగు	ఎస్టీ మహిళ	ఎస్సీ మహిళ
గాదిగూడ	జనరల్	ఎస్టీ జనరల్
ఇంద్రవెల్లి	జనరల్ మహిళ	ఎస్టీ జనరల్
నార్నూర్	ఎస్సీ మహిళ	ఎస్టీ జనరల్
తాంసి	ఎస్సీ మహిళ	ఎస్సీ జనరల్
భీంపూర్	బీసీ మహిళ	బీసీ జనరల్
నేరడిగొండ	బీసీ మహిళ	బీసీ జనరల్
జైనథ్	బీసీ మహిళ	జనరల్ మహిళ
మావల	బీసీ జనరల్	బీసీ జనరల్
బోరజ్	బీసీ మహిళ	బీసీ మహిళ
ఇచ్చోడ	బీసీ జనరల్	బీసీ మహిళ
సిరికొండ	బీసీ జనరల్	బీసీ జనరల్
ఉట్నూర్	బీసీ జనరల్	ఎస్టీ మహిళ

ఘనంగా బతుకమ్మ సంబరాలు



బతుకమ్మ ఆడుతున్న ఉద్యోగినులు

ఆదిలాబాద్ రూరల్, సెప్టెంబరు 27(ఆంధ్రజ్యోతి): జిల్లాలో బతుకమ్మ సంబరాలు ఘనంగా సాగుతున్నాయి. పట్టణంలో శనివారం నిర్వహించిన ఉత్సవాల్లో కలెక్టర్ రాజర్షి షాతోపాటు జిల్లా అధికారులు పాల్గొన్నారు. ప్రత్యేక పూజల అనంతరం బతుకమ్మ పాటలకు తగ్గట్లుగా కోలాటాలు ఆడుతూ సందడి చేశారు. అధికారులు, మహిళ ఉద్యోగినులు వేడుకల్లో పాల్గొని సందడి చేయడంతో కోలాహల వాతావరణం నెలకొంది.

పట్టణంలోని ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో బతుకమ్మ వేడుకలను జరిపారు. బతుకమ్మల వద్ద గౌరమ్మకు పూజలు చేసిన అనంతరం పాటలకు తగ్గట్లుగా నృత్యాలు చేస్తూ, కోలాటాలు ఆడుతూ సందడి చేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ వై.హిమశ్రీ, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఆర్. విజయేందర్, డిటిఎఫ్ అన్‌చార్జ్ సీఐ మురళీ కృష్ణ, టీఎన్‌జీఎంఎస్ యూనియన్ నాయకుడు కె.అరుణ్ కుమార్, ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్స్ యూనియన్ అధ్యక్షులు ఎ.పోచన్న, కార్యదర్శి అరవింద్, వేంకటగిరి, పాల్గొన్నారు.

ఐటీడీఏలో బతుకమ్మ సంబరాలు

ఉట్నూర్: మండలకేంద్రంలోని ఐటీడీఏ ప్రధాన కార్యాలయం ఆవరణలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బుగుప్తా బతుకమ్మతో తలపై పెట్టుకొని ఐటీడీఏ ప్రాంగణానికి చేరుకున్నారు. ఐటీడీఏ మహిళ ఉద్యోగులతో పాటు మహిళా, స్త్రీ సంక్షేమ శాఖ ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల ఉద్యోగులు, మహిళా ప్రతినిధులు బతుకమ్మ ఆడారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహిళా కమిషన్ సభ్యురాలు ఈశ్వరిబాయి హాజరై దసరా శుభాకాంక్షలు తెలిపారు.

బతుకమ్మ సంబరాలలో కాంగ్రెస్ నేతలు

ఆదిలాబాద్‌టౌన్: వెల్మసంఘ ప్రతినిధులు, కుటుంబసభ్యులతో కలిసి బతుకమ్మ వేడుకలలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని పద్మనాయక గార్డెన్‌లో వెల్మ సంఘం ఆధ్వర్యంలో జరిగిన బతుకమ్మ సంబరాలలో కంది శ్రీనివాస రెడ్డితోపాటు టీపీసీసీ మాజీ కార్యదర్శి గండ్రత్ సుజాత, కంది సాయిమౌనా రెడ్డి, గిమ్మసంతోష్ వెల్మ సంఘ నాయకలు తదితరులు పాల్గొన్నారు.

సోనాల ఆసుపత్రిలో బతుకమ్మ సంబరాలు

బోథ్: సోనాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం వైద్య సిబ్బంది బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. మహిళా ఉద్యోగులు ఆడి పాడారు.

ఎటుచూసినా ఎన్నికల ముచ్చటే..

- కొత్త రిజర్వేషన్లతో ఆశావహుల విశ్మయం



ఇచ్చోడ, సెప్టెంబరు27(ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల వేడి మొదలైంది. శనివారం ఎన్నికల రిజర్వేషన్లు ఖరారుకావడంతో నలుగురు కలిసిన ప్రతిచోట ఎన్నికల గురించే మాట్లాడుతున్నారు. గత కొంతకాలంగా ఎన్నికల స్థానాలపై ఆశలు పెట్టుకున్న పలువురు రిజర్వేషన్ల తీరును చూసి విశ్మయానికి గురయ్యారు. తమకే వస్తుందనుకున్న స్థానం రాకపోయేసరికి తీవ్ర నిరాశకు గురవుతున్నారు స్థానిక నేతలు. మరికొందరిలో ఏప్పుడు లేనిది కొత్త రిజర్వేషన్లు ఖారారు కావడంతో కొత్త నాయకులను చూసే అవకాశం వస్తుందని మరికొందం ఇలా చర్చిస్తున్నారు. ఖరారైన రిజర్వేషన్లు వార్డు, గ్రామం, ఎంపీటీసీ, ఎంపీపీ, జడ్పీటీసీ, జడ్పీఛైర్మెన్‌లు ఎవరు అవుతారని పలువురు అంచనాలు వేస్తున్నారు. ఇద్దరి నుంచి నలుగురు కలిసిన ప్రతీచోట రిజర్వేషన్ల మాటే వినిపించడంతో అందరూ బీజీగా కనిపించారు.

'స్థానిక' ఎన్నికలపై ఔత్సాహికుల ఆశలన్నీ ఆవిరి!

ఉట్నూర్,సెప్టెంబరు27(ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలని ఎంతో ఆశతో ఉన్న ఔత్సాహికుల ఆశలన్నీ ఆవిరయ్యాయి. ఉట్నూర్ మండల కేంద్రంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఉట్నూర్ ఏజెన్సీలోని గ్రామ పంచాయతీ సర్పంచ్‌ల రిజర్వేషన్ల ఖరారును లక్కీ లాటరీ ద్వారా ఖరారు చేశారు. ఉట్నూర్ మేజర్ గ్రామ పంచాయతీ స్థానంలో పోటీ చేయాలని ఎందరో పురుషులు కొన్నేళ్ల నుంచి ఎదురు చూస్తున్నారు. శనివారం లక్కీ లాటరీ ద్వారా ఉట్నూర్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ స్థానం గిరిజన మహిళలకు రిజర్వు ఖరారు అయినట్లు తెలుస్తోంది. లక్కారం, పులిమడుగు, ఎస్టీ జనరల్ గ్రామ పంచాయతీలకు మహిళలకే అవకాశం లభిస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే ఉట్నూర్ మండల పరిషత్ అధ్యక్షస్థానం గిరిజన మహిళలకు, ఇంద్రవెల్లి,నార్నూర్,గాదిగూడ మండల పరిషత్ అధ్యక్ష స్థానాలు సైతం ఎస్టీ జనరల్‌కు కేటాయించినట్లు తెలుస్తోంది. ఉట్నూర్‌లో 18 ఎంపీటీసీ స్థానాలలో 5ఎస్టీ మహిళలకు, 5ఎస్టీ జనరల్, 8జనరల్‌గా గుర్తించారు. ఉట్నూర్, జడ్పీటీసీ స్థానం బీసీ జనరల్‌కు, ఇంద్రవెల్లి జడ్పీటీసీ స్థానం జనరల్ మహిళకు, నార్నూర్ జడ్పీటీసీ స్థానం ఎస్సీ మహిళకు, గాదిగూడ జడ్పీటీసీ స్థానం జనరల్‌కు కేటాయించారు.



మాట్లాడుతున్న అడిషనల్ డీఆర్డీవో

ఉపాధిహామీలో అక్రమాలకు పాల్పడితే చర్యలు

నేరడిగొండ, సెప్టెంబరు27 (ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీలో అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని అడిషనల్ డీఆర్డీవో కుటుంబరావ్ అన్నారు. నేరడిగొండ మండలంలో 15వ విడత సామాజిక తనిఖీలో భాగంగా శనివారం మండల కేంద్రం లోగల రైతు వేదికలో ప్రజావేదిక నిర్వహించారు. ఏడాది కాలంగా చేపట్టిన పనులను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. కూలీల వివరాలను ప్రజావేదిక సభలో వెల్లడించారు. లోపాలు ఉన్న గ్రామాల్లో రికవరీకి ఆదేశించారు. కార్యక్రమంలో ఏపీవో రాజేశ్వర్, ఎంపీడీఓ శేఖర్, ఏపీవో వసంత్ రావ్, ఎస్ఆర్పీ మహేష్ తదితరులున్నారు.

భగత్‌సింగ్ స్ఫూర్తితో

హక్కుల కోసం పోరాడాలి

ఆదిలాబాద్‌రూరల్, సెప్టెంబరు27 (ఆంధ్రజ్యోతి): భగత్‌సింగ్ స్ఫూర్తితో హక్కుల కోసం పారాడాలని డీవైఎఫ్ఐ రాష్ట్రఅధ్యక్షుడు కోటరమేష్ పిలుపునిచ్చారు. భగత్‌సింగ్ 118వ జయంతి కార్యక్రమాన్ని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య జిల్లా కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్ చిత్రపటానికి కోట రమేష్ పూలమాల వేసి నివాళ్లు అర్పించి మాట్లాడారు. ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై యువత భగత్‌సింగ్ స్ఫూర్తితో పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పెందుర్ సునీల్ కోకన్వీనర్‌లు అజయ్ గణేష్ దశాంత్ తనుష్ వంశీసీతారాం భీంరావు కిరణ్ కిష్టు ఆనంద్ ఉన్నారు.

భూభారతి ఫీల్డ్ టెక్నికల్ ఉద్యోగుల సంబరాలు

ఆదిలాబాద్ రూరల్, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఎఫ్‌టీఎస్‌లుగా కొనసాగుతున్న తమను ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగులుగా గుర్తిస్తూ దసరా కానుకను ప్రకటించడం హర్షణీయమని తెలంగాణ భూభారతి ఫీల్డ్ టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ప్రవీణ్ అన్నారు. శనివారం స్థానిక రెవెన్యూ గెస్ట్ హౌస్‌లో కాంట్రాక్టు ఉద్యోగులుగా గుర్తించడాన్ని స్వాగతిస్తూ సీఎం, మంత్రులు, సంఘం రాష్ట్ర నేతల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఇందుకు ప్రత్యేక చొరవ చూపిన ముఖ్యమంత్రి, మంత్రులతో పాటు రాష్ట్రనాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

వైద్య శిబిరానికి స్పందన

నేరడిగొండ, సెప్టెంబరు27 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో నిర్వహించిన స్వస్త్ నారీ స్వశక్తి పరివార్ మహిళల వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. వివిధ రకాల వైద్యులు మహిళలకు పరీక్షలు నిర్వహించారు. మొత్తం 85 మంది మహిళలు వైద్య పరీక్షలు చేయించుకొని వైద్యులు సూచించిన మందులను పొందారు. ఈ వైద్య శిబిరాన్ని డాక్టర్ ప్రవళిక, డాక్టర్ తనుశ్రీ, డాక్టర్ ఆనంద్‌లు పరిశీలించారని మండల వైద్యాధికారి డాక్టర్ సద్దాం తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు, హెల్త్ సూపర్‌వైజర్‌లు సంతోష్, స్వర్ణలత, ల్యాబ్ టెక్నీషియన్ ఉత్తమ సింగ్, ఫార్మాసిస్ట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

దుర్గామాత పల్లకి ఊరేగింపు

నేరడిగొండ, సెప్టెంబరు27 (ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలో శనివారం దుర్గామాత పల్లకిని భక్తులు ఊరేగించారు. గ్రామంలో గల పుర వీధుల గుండా పల్లకిని ఊరేగించగా యువతీ యువకులు, దీక్షాపరులు నృత్యాలు చేసుకుంటూ భజన, కీర్తనలు పాడుతూ పల్లకిని ఊరేగించారు. భక్తులు స్వాగతంతో దుర్గామాతను పూజించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు దేవేందర్ రెడ్డి, ఆల్బే శేఖర్, తిరుపతి తదితరులు ఉన్నారు.



తొమ్మిది రోజులు పెద్ద పండుగే..

బతుకమ్మ పండుగంటే మహిళలందరికీ సంబురమే. నా చిన్ననాటి నుంచి ఎంతో సంబురంగా ఆడుతున్నా. ప్రతీఏటా మా కళాశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి బతుకమ్మ పండుగను జరుపుకుంటున్నాం. తెలంగాణ సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీక అని విద్యార్థులకు తెలియజేస్తున్నాం. తెలంగాణ ఏర్పడిన తర్వాత పాఠశాలల్లో ఉత్సాహంగా నిర్వహిస్తున్నారు.

- రోజారాణి, ప్రిన్సిపాల్, గురుకుల బాలికల పాఠశాల, ఇచ్చోడ



పల్లెల్లో మరింత సంబరం

బతుకమ్మ పండుగను పల్లె ప్రాంతాల్లో మరింత సంబరంగా జరుపుకుంటారు. మా చిన్నతనంలో మహిళలంతా ఒకచోట చేరి ఎంతో సందడిగా గడిపేవాళ్లం. బతుకమ్మ పండుగ తొమ్మిది రోజులు నిమిషాల్లా గడిచిపోయేవి. ఇంట్లో పెద్దలతో కలిసి పూలు సేకరించడం, వాటిని అందంగా పేర్చి బతుకమ్మ తయారు చేయడం, నిమజ్జనం చేసిన తర్వాత అందరం ఒకచోట నైవేద్యం తినడం వంటి జ్ఞాపకాలు ఇప్పటికీ గుర్తుకు వస్తే ఎంతో సంతోషంగా ఉంటుంది.

- ఆర్.లక్ష్మీ, భోరజ్, ఆదిలాబాద్



పూలను పూజించే గొప్ప సంస్కృతి మనది

ప్రపంచంలో ఎక్కడలేని విధంగా పూలను పూజించే గొప్ప సంస్కృతి మనది. మా చిన్నతనంలో 9రోజులు బతుకమ్మ పండుగను ఆడుతూ పాడుతు సంబురంగా నిర్వహించే వాళ్లం. మహిళలంతా కలిసి తీరొక్క పూలను సేకరించి బతుకమ్మను అందంగా అలంకరించేవాళ్లం. పసుపు కుంకుమతో గౌరమ్మను తయారు చేసి ప్రత్యేక పూజలను చేసి మొక్కులు తీర్చుకునేది. చివరి రోజు బతుకమ్మను ఊరేగించి నిమజ్జనం చేసేవాళ్లం.

- ఎ.శ్రీలత, డ్రగ్ ఇన్‌స్పెక్టర్, ఆదిలాబాద్



వెనుకబడిన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

జైనథ్, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో పేద, బడుగు బలహీన వర్గాలు, వెనుకబడిన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పార్టీ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. శనివారం జైనథ్ మండలంలోని బెల్గావ్ గ్రామంలో పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్, జిల్లాఇన్‌చార్జి మంత్రి జూపల్లికృష్ణారావు చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డిభోజారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గిమ్మసంతోష్‌రావ్, జైనథ్ మార్కెట్ చైర్మన్ ఎ.అశోకొరెడ్డి, జైనథ్ ఆలయ కమిటీ చైర్మన్ ఎ.రూకేష్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

బెల్గావ్‌లో ఓట్ల చోరి పై ప్రజలకు అవగాహన

జైనథ్: కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఓట్ చోర్ గద్దిచోడ్‌పై జైనథ్ మండలంలోని బెల్గావ్ గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డిభోజారెడ్డి, జైనథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి అశోకొరెడ్డి, జైనథ్ ఆలయ కమిటీ చైర్మన్ అడ్డిరూకేష్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

ఉట్నూర్,సెప్టెంబరు27(ఆంధ్రజ్యోతి): మండలంలోని షాంపూర్‌లో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ ఆటో డ్రైవర్ మృతిచెందాడు. మండలంలోని బొర్రాగూడకు చెందిన టేకం దాదేరావు (25) రిపేర్‌లో ఉన్న ఆటోను బాగు చేయించుకుని ఉట్నూర్ నుంచి ఇంటికి వెళ్తుండగా బైకుపై వచ్చిన ఇద్దరు వ్యక్తులు ఆటోకు ముందు పడిపోయారు. దీంతో ఆటోను నెమ్మదిగా నడుపుతున్న క్రమంలో వేగంగా వచ్చిన ఆర్టీసీ అద్దె బస్సు టోను ఢీకొట్టింది. దాదేరావుకు తీవ్రగాయాలు కాగా ఉట్నూర్ ఆసుపత్రిలో ప్రథమ చికిత్సలు అందించిన అనంతరం జిల్లా కేంద్రంలోని రిమ్స్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ దాదేరావు మృతిచెందాడని పోలీసులు తెలిపారు.

తెగిపడ్డ విద్యుత్ తీగ.. తృటిలో తప్పిన ప్రాణాపాయం

బోథ్, సెప్టెంబరు27 (ఆంధ్రజ్యోతి): బోథ్ మండలకేంద్రంలోని 8వ వార్డులో గల కురుమే చిన్నయ్య ఇంటి వద్ద విద్యుత్ తీగ తెగిపడింది. ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పిందని స్థానికులు పేర్కొంటున్నారు. అకస్మాత్తుగా విద్యుత్‌గా తెగిపడడంతో కాలనీవాసుల ఉలిక్కిపడ్డారు. అయితే విద్యుత్ తీగ తెగిపడ్డ చోటా ప్రతిరోజు పాఠశాలకు వెళ్లే విద్యార్థులు బస్సు కోసం పదుల సంఖ్యలో వేచిచూస్తారని కాలనీవాసులు పేర్కొంటున్నారు. దశాబ్దాల క్రితం ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలు చిరుగాలిలకే తెగిపోతున్నాయని అంతేగాక ఓవర్ లోడ్ విద్యుత్ సరఫరాతో ఈ దుస్థితి నెలకొందని పలువురు కాలనీ వాసులు చెప్తున్నారు. ప్రమాదాలు జరగకముందే విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ తీగల మార్చాల్సిన అవసరం ఉంది.

కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరికలు

జైనథ్,సెప్టెంబరు27 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బెల్గావ్ గ్రామంలో శనివారం ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి కందిశ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్, బీజేపీ పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలోకి చేరినవారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఉప సర్పంచ్ బద్దంరవీందర్‌రెడ్డి, బీజేపీ వార్డుమెంబర్ మేస్రం పొచ్చారాంలతో పాటు సుమారు 70మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. స్థానిక ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డిభోజారెడ్డి, జైనథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎ.అశోకొరెడ్డి, జైనథ్ ఆలయ కమిటీ చైర్మన్ ఎ.రూకేష్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్‌బాపూజీకి ఘన నివాళి



దన్నూర్‌లో నివాళ్లర్పిస్తున్న ఎమ్మెల్యే

జిల్లావ్యాప్తంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. అధికారికంగా నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ రాజార్షిషా సహా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కొండాలక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన సేవలను కొనియాడారు.

● న్యూస్ నెట్‌వర్క్



కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేస్తున్న కంది శ్రీనివాసరెడ్డి



కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్



బోథ్‌లో వేడుకల్లో పద్మశాలి సంఘం సభ్యులు

'ఎక్కువ గిరిజన ఓటర్లు ఉన్న పంచాయితీలను గిరిజనులకే కేటాయించాలి'

నేరడిగొండ, సెప్టెంబరు27 (ఆంధ్రజ్యోతి): 50శాతం కంటే ఎక్కువ గిరిజన ఓటర్లు ఉన్న పంచాయతీలను గిరిజనులకే కేటాయించాలని లైవ్ జిల్లా అధ్యక్షుడు మహేందర్‌జాదవ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 20ఏళ్ల సుదీర్ఘ పోరాటం తర్వాత మాజీ సీఎం కేసీఆర్ గిరిజన ఆవాసాలను పంచాయతీలుగా ఏర్పాటుచేసిన సంతోషం ఐదేళ్లు కూడా లేదన్నారు. 90శాతం కంటే ఎక్కువ జనాభా ఉన్న తండా పంచాయతీలను సర్పంచ్ ఎన్నికలలో వేరే వారికి కేటాయించడాన్ని లంబాడీల ఐక్య వేదిక జిల్లా ఖండిస్తోందనిజాదవ్ మహేందర్ అన్నారు. ఇందులో నాయకులు పవర్‌శ్రీనివాస్, జాదవ్, సుభాష్, ఫుల్‌సింగ్ తదితరులున్నారు.

పారదర్శకంగా రిజర్వేషన్లు: ఎంపీడీవో

తలమడుగు, సెప్టెంబరు27 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఎన్నికల అధికారులు, కలెక్టర్ ఆదేశాల ప్రకారం రిజర్వేషన్లను పారదర్శకంగా ఖరారు చేసినట్లు ఎంపీడీవో శంకర్ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఆయా పార్టీల ప్రజా ప్రతినిధులతో కలిసి మండలంలో 50శాతం మహిళలకు వార్డు నెంబర్లుగా రిజర్వేషన్ ఖరారు చేసినట్లు చెప్పారు. మహిళా స్థానాలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో లక్కీ డ్రిప్ ద్వారా రిజర్వేషన్లు కేటాయించామన్నారు. ఇందులో ఎంపీఓ వినోద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ రాజేశ్వర్, బీజేపీ మండల కన్వీనర్ ధనంజయ్, బీఆర్ఎస్ మండల కన్వీనర్ వెంకటేష్ ఉన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే

నేరడిగొండ, సెప్టెంబరు27 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బొందిడి గ్రామంలో నిర్వహించిన లంబాడాల కులగురువైన సంత్ శ్రీరామారావు మహరాజ్ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లింబా మహరాజ్‌తో కలిసి బోథ్‌ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ తాను చిన్నప్పటి నుంచి రామారావు మహరాజ్ భక్తుడినని రామారావు మహరాజ్ అడుగుజాడల్లో నడుస్తానని అన్నారు. లింబా మహరాజ్ మాట్లాడుతూ గ్రామాల్లో ఆలయాలు నిర్మించడంతోపాటు నిత్యం పూజలు చేయాలన్నారు. ప్రతినిత్యం ఆలయాల్లో పూజలు చేయడం వలన మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. కార్యక్రమంలో రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్, ఎంపీఐ చంద్రశేఖర్, నాయకులు మల్లెపూల నర్సయ్య, ఆడే వసంత్‌రావ్, రాజశేఖర్ రెడ్డి, గ్రామ నాయక్ కారోబార్, డావ్ గేర్యలతో పాటు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

ఉత్సవాలకు హాజరుకావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం

నేరడిగొండ, సెప్టెంబరు27 (ఆంధ్రజ్యోతి): తలమడుగు మండలంలోని కొత్తూరు గ్రామంలో ఆదివారం జరగబోయే పాదయాత్ర, అమ్మవారికి బోనాల సమర్పణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరుకావాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌కు కొత్తూరు గ్రామస్థులు శనివారం ఎమ్మెల్యే నివాసంలో ఆహ్వాన పత్రికను అందజేశారు. కార్యక్రమంలో అభిరాం రెడ్డి, వెంకటేష్, పల్లవి, నవీన్ రెడ్డి, శంకర్, పండరీ, నందకిశోర్, మారుతి, విక్రం తదితరులు ఉన్నారు.

రిజర్వేషన్లపై లెక్క తేలింది

(5వ పేజీ తరువాయి)

పాలకవర్గాలు కొలువుదీరే అవకాశముంది. స్థానికఎన్నికల సందడి మొదలు కావడంతో పల్లె రాజకీయాలు మరింత రసవత్తరంగా మారుతున్నాయి.

పెరిగిన బీసీ స్థానాలు

గతఎన్నికలతో పోల్చుకుంటే ఈసారి బీసీస్థానాల సంఖ్య పెరిగింది. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42శాతం రిజర్వేషన్లను అమలుచేయడంతో స్థానిక సంస్థల్లో బీసీల ఆధికత్య పెరగనుంది. 20 జడ్పీటీసీ స్థానాల్లో 8 బీసీలకే కేటాయించారు. అలాగే 7ఎంపీపీ స్థానాలు బీసీలకే దక్కనున్నాయి. మెజార్టీ ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వార్డు స్థానాల్లో బీసీలు పోటీ చేయనున్నారు. అయితే ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను 42శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకుంది. దీంతో ఇతర జనరల్ సామాజిక వర్గానికి చెందినవారు కోర్టును ఆశ్రయించే అవకాశం ఉంది. దీంతో ప్రభుత్వం విడుదల చేసిన జీవోపై సర్వత్రా ఉత్కంఠ, సందేహాలే వ్యక్తమవుతున్నాయి.

ఎట్టకేలకు ఉట్నూర్‌కు ఎన్నికలు

ఏడేళ్ల తర్వాత ఎట్టకేలకు ఉట్నూర్ మేజర్ గ్రామ పంచాయతీకి ఈసారి ఎన్నికలు జరగనున్నాయి. 2018 పంచాయతీ ఎన్నికల్లో ఉట్నూర్ గ్రామ పంచాయతీకి ఎన్నికలను నిర్వహించలేదు. అప్పట్లో ప్రభుత్వం ఉట్నూర్‌ను మున్సిపాలిటీగా మార్చేందుకు చాలారకాలుగా ప్రయత్నాలు చేసింది. అయినా ఏజెన్సీ చట్టాలతో ఇబ్బందులు తలెత్తడంతో ప్రభుత్వం వెనుకడుగు వేయాల్సి వచ్చింది. తిరిగి ఈసారి ఉట్నూర్ గ్రామ పంచాయతీకి ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఆశావహ నేతల్లో జోష్ కన్పిస్తోంది. ఉట్నూర్ మేజర్ జీపీ కావడంతో ప్రధానపార్టీలు కూడా ఈ జీపీపై ప్రత్యేకదృష్టిని సారిస్తున్నాయి.

కౌంట్‌డౌన్ షురూ..

రిజర్వేషన్ ప్రక్రియ పూర్తికావడంతో ఏ క్షణంలోనైనా ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు. ఆ వెంటనే నోటిఫికేషన్ కూడా రానుందని చెబుతున్నారు. అయితే బీసీ రిజర్వేషన్లపైనే ఉత్కంఠ కన్పిస్తోంది. ఏ క్షణంలో ఏం జరుగుతుందోనన్న చర్చ కొనసాగుతోంది. ప్రభుత్వం జీవోను విడుదల చేయడంతో ఎవరైనా కోర్టును ఆశ్రయిస్తే పరిస్థితి ఏమిటన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అయితే సర్పంచ్ ఎన్నికలే ముందు ఉంటాయా లేదాఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను నిర్వహిస్తారా అనేదానిపై ఇంకా స్పష్టత రావాల్సి ఉందని అధికారులు పేర్కొంటున్నారు. ఇప్పటికే దశల వారీగా ఎన్నికలను నిర్వహించేందుకు ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాలను అధికారులు సిద్ధం చేశారు. రెండు విడతల్లో సర్పంచ్ ఎన్నికలను నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. సెప్టెంబర్ 30లోపు ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం కనిపిస్తోంది.

పట్టు బిగిస్తున్న నేతలు

రిజర్వేషన్లు ఖరారవడంతో ఆశావహ నేతలు ఎన్నికల్లో గెలిచేందుకు పట్టు బిగిస్తున్నారు. మండలాలు, గ్రామాల వారీగా రిజర్వేషన్లు తేలి పోవడంతో ఇక ఎన్నికల నోటిఫికేషనే తర్వాయి అన్నట్లుగా కనిపిస్తోంది. గ్రామాల్లో సామాజిక వర్గాల వారీగా ఓట్లను లెక్క తీస్తూ గెలుపు అంచనాలను వేసుకుంటున్నారు. పార్టీలకతీతంగా గ్రామాభివృద్ధి కోసం కొన్ని గ్రామాలు ఏకగ్రీవం చేస్తుండగా మరికొన్ని గ్రామాల్లో పోటీ తప్పేలా లేదు. గ్రామపెద్దలతో మంతనాలు జరుపుతూ ఎన్నికల్లో గెలిచేందుకు ఆశావహులు తీవ్రప్రయత్నాలు మొదలుపెట్టారు. అయితే రిజర్వేషన్లు కలిసిరాని నేతలు మాత్రం స్థానిక ఎన్నికలపై నిరాశతో కనిపిస్తున్నారు. పోటీకి సిద్ధమవుతున్న నేతలు ఓటర్ల మద్దతును కూడగట్టేందుకు ముమ్మరప్రయత్నాలు మొదలు పెట్టారు.



కాలనీలో ఇంటి గేటుపై కూర్చున్న కోతులు

కోతుల బెడద.. కాలనీవాసులకు దడ

ఇచ్చోడ, సెప్టెంబరు, 27 (ఆంధ్రజ్యోతి) : ఇచ్చోడ పట్టణంలో కోతుల బెడద తీవ్రమైంది. ఇచ్చోడ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో కోతుల సమస్య తీవ్రమైంది. ముఖ్యంగా టీచర్స్ కాలనీ, ఆశోక్‌నగర్, షుగర్ ఫ్యాక్టరీ, ఇస్లాంపూర, రంజాన్‌పూర, విద్యానగర్, సుభాష్‌నగర్, రెడ్డికాలనీ తదితర కాలనీల్లో కోతులు గుంపులుగా సంచరించడంతో కాలనీవాసులు భయాందోళనకు గురవుతున్నారు. ఇళ్లలోకి వచ్చి వండిన ఆహార పదార్థాలను ఎత్తుకెళ్తున్నాయి. ఒంటరిగా వెళ్లే మహిళలు, చిన్నారులు, వృద్ధులపై దాడులకు పాల్పడుతున్నాయి. ఇళ్లపై నుంచి దూకుతుండడంతో ఇళ్ల నుంచి బయటలకు రావాలంటేనే జంకుతున్నారు. సంబంధిత అధికారులు వీటిపై దృష్టిసారించి చర్యలు చేపట్టాలంటున్నారు.

ఉపాధి హామీ కూలీలకు ఈకేవైసీ

లోకేశ్వరం, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : లోకేశ్వరం మండల కేంద్రంలో ఉపాధి కూలీలకు ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు ఈకేవైసీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ కూలీలు తప్పనిసరిగా ఈకైవేసీ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

నర్సాపూర్(జి) స్థానిక సంస్థల్లో

బీసీ వర్గానికి పెరిగిన ప్రాధాన్యం

నర్సాపూర్(జి), సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : రాబోయే 2025 స్థానిక సంస్థల ఎన్నికల కోసం నర్సాపూర్(జి) మండలంలో రిజర్వేషన్‌ల రొటేషన్ పూర్తయ్యింది. ఈ రోటేషన్‌లో వెనుకబడిన తరగతుల (బీసీ) జడ్పీటీసీ స్థానంతో పాటు సర్పంచ్ పదవులలో గణనీయమైన ప్రాధాన్యం పెరిగింది. అత్యంత కీలకమైన రాజకీయ పదవి అయిన జడ్పీటీసీ స్థానం, 2019లో యూఆర్ (రిజర్వ్ చేయబడని) కేటగిరీలో ఉండగా, 2025కి బీసీ మహిళలకు రిజర్వ్ చేయబడింది. గ్రామ పంచాయతీల విషయానికి వస్తే మండలంలోని మొత్తం 13 సర్పంచ్ స్థానాల్లో బీసీలకు భారీగా లాభం చేకూరింది. 2019లో కేవలం 3 స్థానాలు మాత్రమే ఉన్న బీసీలకు 2025లో ఏకంగా 7 స్థానలు రిజర్వ్ అయ్యాయి. అర్లి(కే), నర్సాపూర్(జి) వంటి కీలక గ్రామ పంచాయతీలు బీసీలకు మారగా, షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ) స్థానాలు (4 నుండి 2)కు యూఆర్ స్థానాలు (3 నుండి 2)కు తగ్గాయి. షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) స్థానాలు 3 వద్ద స్థిరంగా ఉన్నాయి. సామాజిక వర్గ రిజర్వేషన్లు మారినప్పటికీ మండలంలో మహిళా రిజర్వేషన్ కోటా స్థిరంగా ఉంది. జడ్పీటీసీ స్థానం బీసీ మహిళలకు రిజర్వ్ అవ్వడంతో పాటు మొత్తం 8 సర్పంచ్ స్థానాలు మహిళలకే కేటాయించబడ్డాయి.

దుకాణంలో చోరీ

తానూర్, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రం తానూర్‌లో శుక్రవారం పోలీస్టేషన్ సమీపంలో ఉన్న గోలి బిస్కెట్ దుకాణ నిర్వాహకుడు నాగోరావు దుకాణంలో అర్ధరాత్రి దొంగలు వెనక్కి భాగం నుంచి వచ్చి రేకులను తొలగించి దుకాణంలో ప్రవేశించి 50వేల రూపాయల నగదును తీసుకు వెళ్లారని బాధితుడు నాగోరావు పోలీస్టేషన్‌లో ఎస్సై షేక్ జుబేర్‌కు ఫిర్యాదు చేశారు. దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని మండల కేంద్రం వాసులు పోలీసులను కోరుతున్నారు.



ఖానాపూర్‌లో కొండా లక్ష్మణ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బొజ్జు



నిర్మల్‌లో ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



నిర్మల్‌లో నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి అల్లోల

కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు మరువలేనివి

● ఎమ్మెల్యే బొజ్జు పటేల్

ఖానాపూర్, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు ఎనలేనివని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘ భవనంలో నిర్వహించిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

నివాళులర్పించిన బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి

నిర్మల్ టౌన్ : బడుగు, బలహీన వర్గాల కోసం అహర్నిశలు పాటుపడిన మహనీయుడు బాపూజీ అని, స్వాతంత్ర్య సమర యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా నిర్మల్ పట్టణంలోని బాపూజీ విగ్రహానికి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు.

.. మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి

కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ఆయన నిర్మల్ ఆర్డీవో కార్యాలయం వద్ద గల కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు.

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కూచాడి శ్రీహరి రావు

కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట గల బాపూజీ విగ్రహానికి శనివారం పద్మశాలి కులస్తులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు.

కలెక్టరేట్‌లో ..

కలెక్టరేట్‌లో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు అధికారులు కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కుంటాల, కల్లూర్ గ్రామాల్లో..

కుంటాల: మండల కేంద్రమైన కుంటాలతో కల్లూర్ గ్రామాలలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులుగా నిజాం సర్కార్‌కు వ్యతిరేకంగా పోరాడిన ధీరుడిగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో తొలి, మలి దశ ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించిన వ్యక్తిగా ఆయన సేవలను కొనియాడారు. స్థానిక పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఇట్టి కార్యక్రమంలో మండల మాజీ ఉపాధ్యక్షురాలు పసుల మౌనిక నవీన్, అధ్యక్షుడు గుడ్డేటి గంగాధర్, నాయకులు నర్సయ్య, భోగ నారాయణ, సాయిరాం, మాజీ సర్పంచ్‌లు చిన్నారెడి తదితరులు పాల్గొన్నారు.



నిర్మల్‌లో కొండా లక్ష్మణ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న శ్రీహరి రావు



..పదశాలి కులస్థులు



కల్లూరు గ్రామంలో నివాళులర్పిస్తున్న పలువురు ..

కదిలి దేవస్థానం నూతన పాలక మండలి ప్రమాణస్వీకారం

దిలావర్‌పూర్, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : ప్రసిద్ధ పురాతన కదిలి పాపహరేశ్వర స్వామి దేవస్థానం కొత్త పాలకమండలి శనివారం కొలువుదీరింది. నూతన పాలక మండలి చైర్మన్‌గా నర్వాడే వెంకట్ రావు(మాడెగాం), ధర్మకర్తలుగా పట్కూరి సుధ (నిర్మల్), పులిండ్ల లింగన్న (కదిలి), ఆలూరి రమేష్ (కుస్లీ), పి. చిన్న భోజన్న ధైతు (గుండంపల్లి), సప్పల ప్రతిభా భారతి (దిలావర్‌పూర్), సిందే అనురాధ (కదిలి)లను నియమిస్తూ రాష్ట్ర దేవాదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు దేవాదాయ శాఖ ఇన్స్‌పెక్టర్ రవి కిషన్ గౌడ్ కొత్త ధర్మకర్తల మండలి సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు.



ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన పాలక వర్గం

ఈ కార్యక్రమానికి డీసీసీ అధ్యక్షుడు శ్రీహరి రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కే. దేవేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ అక్షర అనిల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నూతన పాలక మండలి సభ్యులకు సన్మానం

కదిలి దేవస్థానం నూతన పాలక మండలి సభ్యులను జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కే. శ్రీహరిరావు ఘనంగా సన్మానించారు. ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని దేవస్థానం అభివృద్ధికి కృషి చేయాలని నూతన పాలక మండలి సభ్యులకు డీసీసీ అధ్యక్షు డు శ్రీహరి రావు సూచించారు.

నిర్మల్ జిల్లాలో బీఎస్ఎన్ఎల్ 4జీ సేవలు

పెంబి, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : మారుమూల గిరిజన గ్రామాల ప్రజలందరికీ అందుబాటులోకి బీఎస్ఎన్ఎల్ 4జి సేవలు అందిస్తామని బీఎస్ఎన్ఎల్ డీజీఎం జగ్ రావ్ అన్నారు. శనివారం పెంబి మండలంలోని లోతర్య తండాలో నూతనంగా ఏర్పాటు చేసిన బీఎస్ఎన్ఎల్ టవర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మారుమూల గ్రామాల ప్రజలందరికీ బీఎస్ఎన్ఎల్ నెట్వర్క్ అందుబాటులో తీసుకొని రావడమే కేంద్ర ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యమని ఆయన అన్నారు. పర్వువల్ ప్రధాన మంత్రి చేతుల మీదుగా దేశం మొత్తం మీద స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన బీఎస్ఎన్ఎల్ 4జి నెట్వర్క్ ప్రారంభోత్సవం లైవ్‌లో ఒరిస్సా నుండి ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్వో రమేష్ రావు, రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ రాజన్న, ఏఈ శ్రీనివాస్, ఏజీఎం రామ్ సుధీర్, శర్మన్, బాబు రావ్, జెస్సి గ్రేస్, ఎస్‌డీఈ రమ్య జ్యోతి, అవినాష్ రెడ్డి, ప్రమోద్, జేటీవో సతీష్, చంటి, మహేందర్, గ్రామస్థులు రూప్ సింగ్, రెడ్డి, సుధాకర్, ప్రకాష్, తదితరులు ఉన్నారు.

యాదిలో..

బతుకమ్మ పండుగ వచ్చిందంటే సంబురమే



మాచిన్నప్పుడు బతుకమ్మ పండుగవచ్చిందంటే సంబుర పడేటోళ్లం. చిన్నప్పటి నుంచి బతుకమ్మ పాటలంటే పాణం. పొద్దు జామున (సాయంత్రం) దోస్తులందురం కలిసి బతుక మ్మల చుట్టూ తిరుగుతూ పాటలు పడేటోళ్లం.బీడీకంపినీలో అందురం కలిసి బతుకమ్మ ఆడుతూ సొం తంగా కయి కట్టి పాటలు పాడుకునేటోళ్లం. కానీ ఇప్పుడు ఫోన్లు, టీవీలు, డీజే పాటలతో బతుకమ్మ ఆడుతున్నరు.

- చింతపండు భోజవ్వ, కాల్వ, దిలావర్‌పూర్

బతుకమ్మ వచ్చిందంటే ఎంతో ఇష్టపడే వారం



ఆరోజుల్లో బతుకమ్మ పండుగ వచ్చిందంటే ఎంతో ఆనం దం వేసేది. ఇంటింటికి తిరిగి పూల చెట్లలో తీరొక్క పూలు తెచ్చి బతుకమ్మ పేరింటే వాళ్లం. వాడకట్టు వాళ్ల అందరం కలిసి బతుకమ్మ బావితవ్వి అందులో వేసే వాళ్లం. ప్రతి రోజు ఒక్క వెరైటీ సద్దు పిండి ఫలహారం చేసి ఒకరికొకరు ఇచ్చుకుని తినే వారం. ఆరోజుల్లో ఆ పాటలు అందరినీ ఆనంద పరిచేవి.

- మంగు రాజవ్వ, గ్రామం పొన్కల్

సద్దుల బతుకమ్మ రోజు సందడి



బతుకమ్మ ఆట,పాటల కోసం సాయంత్ర ఎదురు చూపులు చూసే వాళ్లం.వేడుకలు ముగిసాక తిను బండరాలు తింటూ కబుర్లు చెప్పుకుంటూ ఉత్సాహభరితంగా కాలం గడిపే వాళ్లం. ఇక సద్దుల బతుకమ్మ రోజు సందడి చెప్పనలవి కాకుండా ఉండేది. కొత్త దుస్తులు ధరించి భక్తిశ్రద్దల మధ్య జోరుగా..హుషారుగా ఆటపాటలాడి బతుకమ్మ నిమజ్జనోత్సవాన్ని కన్నుల పండువగా జరుపునే వాళ్లం.

- కృష్ణవేణి,మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు



సన్న గిల్లుతున్న సోయా రైతుల ఆశలు..!



లావుగా మారిన సోయా

బజార్‌హత్నూర్, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి):ప్రస్తుతం ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు సోయపంట దెబ్బతింటుండడంతో రైతులఆశలు సన్నగిలుతున్నాయి. చేలల్లో సోయాపంట చేతికి వచ్చే దశలో ప్రతిరోజు కురుస్తున్న వర్షాలకు పంట దెబ్బ తింటుందేమోనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరిజౌకు పట్టిన చేలల్లో అధిక తేమతో కాయలు నలుపుగా మారిబూజు పట్టినట్టుకనిపిస్తున్నాయి.రెండుముఖం పట్టిన సోయావిత్తనాలు మొలకెత్తుతున్నాయి. విత్తనాలు లావుగా మారి మొలక లెత్తే దశలో ఉన్నాయి.కాగా బజార్‌హత్నూర్ మండల కేంద్రానికి చెందిన చట్ల సుభాష్ తన నాలుగెకారాల్లో చేతికి వచ్చిన సోయావర్షార్పణం అయ్యేలా ఉందంటూ చెప్పుకొచ్చారు.

స్వర్ణ ప్రాజెక్టుపై లైట్ల పునరుద్ధరణ

సారంగాపూర్,సెప్టెంబరు 27(ఆంధ్రజ్యోతి): మండలంలోని స్వర్ణ ప్రాజెక్టుపై లైట్ల పునరుద్ధరణ పనులకు శనివారం బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ. 32లక్షల 70వేలతో లైట్ల పునరుద్ధరణ పనులకు చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం ప్రాజెక్టు వివరాల అధికారులకు అడిగి తెలుసుకున్నారు. ఈయన వెంట, బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

గడ్డెన్నవాగు ప్రాజెక్టు నుంచి వదిలిన వరద



సుద్దవాగులోకి వదిలిన వరద

భైంసా, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలతో గడ్డెన్నవాగు ప్రాజెక్టులోకి శనివారం భారీగా వరద నీరు వచ్చి చేరింది. ఉదయం వేళలో 6000 క్యూసెక్కులుగానున్న వరద నీటి చేరిక మధ్యాహ్నం సమయానికి 10 వేల క్యూసెక్కులకు ఎగబాకింది. దీంతో ఉదయం వేళలో వరద నీటి చేరికకు అనుగుణంగా ప్రాజెక్టు నిర్వాహణాధికారులు ఒక వరద గేటును ఎత్తి దిగువన ఉన్న సుద్దవాగులోకి 6.429 క్యూసెక్కుల నీటిని వదిలివేసారు. తదనంతరం మధ్యాహ్నం వేళలో పెరిగిన ఇన్‌ఫ్లోకు అనుగుణంగా మరో వరద గేటు ఎత్తివేసి రెండు వరద గేట్ల ద్వారా సుద్దవాగులోకి 13,116 క్యూసెక్కుల నీటిని వదిలిపెట్టారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 358.7 మీటర్లు, నీటి నిల్వ సామర్థ్యం 1.83 టీఎంసీలుగా ఉండగా సాయంత్రం 5 గంటల ప్రాంతంలో ప్రాజెక్టు నీటి మట్టం 358.5 మీటర్లు, 1.713 టీఎంసీలుగా ఉంది.

వచ్చే నెల 3 నుంచి వెంకన్న బ్రహ్మోత్సవాలు



సుర్జాపూర్‌లోని శ్రీవారి ఆలయం

ఖానాపూర్, సెప్టెంబరు27 (ఆంధ్రజ్యోతి) మండలంలోని సుర్జాపూర్ గ్రామం లో గల పురాతన దేవాలయమైన శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు వచ్చే నెల 3వ తేదీన ప్రారంభం కానున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. అక్టోబరు 3వ తేదీ నుండి 9వ తేదీ వరకు ఈ బ్రహ్మోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు. అక్టోబరు 4వ తేదీన స్వామివారి కళ్యాణ మహోత్సవం, అన్నదానము, 7వ తేదీన జాతర రథోత్సవాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వేడుకలకు భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు పిలుపునిచ్చారు.

గంగమ్మ చెంతకు అడెల్లి మహా పోచమ్మ నగలు

- వేలాదిగా తరలి వెళ్లిన భక్తులు
- అమ్మవారికి ప్రత్యేక పూజలు
- జాతరకు బందోబస్తు ఏర్పాట్లు చేసిన పోలీసులు



జాతరకు ముస్తాబైన అడెల్లి దేవాలయం



అడెల్లి అమ్మవారి విగ్రహం



కుంటాల నుంచి గంగనీళ్ల జాతరకు తరలివెళ్తున్న భక్తులు

సారంగాపూర్ ,సెప్టెంబరు 27(ఆంధ్రజ్యోతి):నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని అడెల్లి మహా పోచమ్మ నగలను గంగజల, శుద్ధికి శనివారం ఊరేగింపుగా ఆలయ సిబ్బంది ఆధ్వర్యంలో అమ్మవారి నగలను వేలాది భక్తులు కాళి నడకన అడెల్లి సారంగాపూర్,యకర్‌పెల్లి,వంజర్, ప్యారమూర్, మాటేగాం, కంజర్, సాంగ్వీ, గ్రామాల మీదుగా గోదావరి నదికి తీసుకెళ్లారు. వేలాది మంది భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.అమ్మవారి నగల వెంటఆయా గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. భక్తులు, సౌకర్యార్థం ఆలయ సిబ్బంది ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేశారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యంలో పోలీసులుగట్టి బందోబస్తును నిర్వహించారు. ఆదివారం, అడెల్లి మహా పోచమ్మ దేవాలయం వద్ద భారీ జాతర జరగనుంది.

● అమ్మవారికి ప్రత్యేక పూజలు

అమ్మవారి నగలను గోదావరి నదికి శుద్ధి చేయడానికి తీసుకు వెళ్లే సమయంలో ఆనవాయితీగా అడెల్లి గ్రామంలో ఓ ఇంట్లో ఉన్న అమ్మవారి నగలకు భక్తులు పూజలు చేసి డప్పు మేళాలు, మంగళహారతులు మధ్య అడెల్లి దేవాలయానికి తీసుకెళ్లి దేవాలయంలో పూజారి శ్రీనివాస్ పూజలు నిర్వహించి అమ్మవారిని పట్టు వస్త్రాలతో అలంకరించి హారతిని



అమ్మవారి నగలను నెత్తిపైన ఎత్తుకున్న బీజేఎల్పీ నేత నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

చ్చారు. కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు కుచాడి శ్రీహరిరావు తహసీల్దార్ సంధ్యారాణి, మాజీ సర్పంచ్‌లు సముద్రాల సుచరిత, రాజేశ్వర్ సుజాత, నర్సారెడ్డి, చంద్రప్రకాష్‌గౌడ్, మాజీ అడెల్లి దేవాలయం, చైర్మన్‌లు ఐటీ చందు కొత్త పెల్లి మాధవ్‌రావు, ఉట్ల రాజేశ్వర్‌లతో పాటు నాయకులు కోర్వ నవీన్‌రెడ్డి, భోజీ నర్సయ్య, జగదీశ్వర్, శంకర్, విలాష్, ఆయా గ్రామాల ప్రజలు అడెల్లి గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు.

● మహా పోచమ్మ జాతరకు ఏర్పాట్లు పూర్తి

ఆదివారం జరిగే మహాపోచమ్మ జాతరకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ చైర్మన్ భోజాగౌడ్, ఆలయ ఇంచార్జీ ఈవో రమేష్ తెలిపారు. ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం తాగు నీరు వైద్య వాహనాల పార్కింగ్ ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు ట్రాఫిక్ సిబ్బంది ఆలయం వద్ద భక్తులు మొక్కులు తీర్చుకునే సమయంలో ఇంబ్బందులుశు ఎదుర్కొకుండా వాలంటీర్లు అమ్మవారి నగలు, ఊరేగింపుగా వెళ్లే గ్రామాల లో సిబ్బందిని ఏర్పాటు చేశారు. ఆలయ ఆవరణలో వేసినటు వంటి డబ్బాలలో భక్తులు నిర్భోని క్యూపద్ధతిలో మొక్కులను తీర్చుకోవాలని తెలిపారు.

గంగనీళ్ల జాతరకు తరలివెళ్లిన భక్తులు

కుంటాల: దిలావర్‌పూర్ మండలం సాంగ్వీలో జరగనున్న గంగనీళ్ల జాతరకు కుంటాల మండలంలోని ఆయా గ్రామాల నుంచి శనివారం అధిక సంఖ్యలో భక్తులు తరలివెళ్లారు. శనివారం రాత్రి సాంగ్విలో బస చేసి ఆదివారం ఉదయం గోదావరిలో స్నానం ఆచరించి అడెల్లి పోచమ్మ నగలను ఇక్కడ శుభ్రపరిచిన అనంతరం ఆ నగల వెంట దిలావర్‌పూర్ మండల కేంద్రం వరకు తరలివచ్చి అక్కడి నుంచి తమ తమ గ్రామాలకు చేరుకుంటారు..

అమ్మవారి నగలు నెత్తిపైన ఎత్తుకున్న బీజేఎల్పీ నేత ఏలేటీ

అమ్మవారి నగలను శుద్ధి చేయడానికి ఊరేగింపుగా తీసుకెళ్లే సమయంలో బీజేఎల్పీ నేత ఏలేటీ మహేశ్వర్‌రెడ్డి అమ్మవారి నగలకు మొక్కులను మొక్కి అమ్మవారి నగలను నెత్తిపైన ఎత్తుకున్నారు. నాయకులు కాల్వ నరేష్, కరిపే విలాస్, రాంశంకర్‌రెడ్డిలతో పాటు నాయకులు ఉన్నారు.

యూరియా కోసం రహదారిపై రాస్తారోకో



యూరియా కోసం ధర్నా చేస్తున్న కుచలాపూర్ రైతులు

తలమడుగు, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): గత నెల రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో పంటలు మొత్తం మునిగిపోవడంతో ఉన్న పంటలను కాపాడుకునేందుకు రైతులకు యూరియా అవసరమున్నప్పటికీ జిల్లా అధికారులు యూరియా సరఫరాలో నిర్లక్ష్యం వహిస్తున్నారని శనివారం ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలంలోని కుచలాపూర్ రైతులు యూరియా కొరతతో పంటలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తూ అంతరాష్ట్ర రోడ్డుపై రాస్తారోకోకు దిగారు. గ్రామం నుంచి ఎడ్లబండ్లతో ర్యాలీగా వచ్చి రోడ్డుపై బైఠాయించి నినాదాలతో హోరెత్తించారు. బీఆర్ఎస్ మండల శాఖ రైతులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ యూరియా కొరత తో రైతన్నలు దిక్కుతోచని స్థితిలో అవస్థలు పడుతు న్నారని, ప్రభుత్వం కనీసం యూరియా కూడా సరఫరా చేయకుండా పాలన సాగిస్తున్నారన్నారు, ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ఎవరు అడిగారని, రైతులు వ్యవసాయం చేసుకోవడానికి సరిపడా యూరియా అందించాలన్నారు. రుణమాఫీ వందశాంతం పూర్తిచేయాలని, అధిక వర్షాలతో దెబ్బతిన్న పంట లకు వెంటనే నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి కిరణ్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియా అందించక రైతులు రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించాలని, రైతు రుణమాఫీని వంద శాతం పూర్తి చేయాలన్నారు. లేనిపక్షంలో మండల వ్యాప్తంగా రైతు ఉద్యమం చేపట్టి నిరసన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు ప్రధాన్ వామన్, తోట శ్రీనివాస్, జనార్ధన్, సంతోష్, బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ తోట వెంకటేష్, మాజీ సర్పంచ్ పోచ్చన్న అభిరామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గర్భిణికి పురుడు పోసిన 108 సిబ్బంది



బాలింతను రిమ్స్‌కు తరలిస్తున్న దృశ్యం

ఉట్నూర్,సెప్టెంబరు27(ఆంధ్రజ్యోతి): మండలంలోని హస్నాపూర్‌కు చెందిన గర్భిణీ సోనుబాయికి 108 అంబులెన్స్ సిబ్బంది పురుడు పోశారు. సోనుబాయికి పురిటి నొప్పులు రావడంతో ఉట్నూర్ ప్రభుత్వ ఆసుపత్రికి శనివారం తీసుకవచ్చారు. గర్భిణీ పరిశీలించిన డాక్టరు ఆమె గర్భంలోకవలలు ఉన్నారని వారు కూడా అసాధరణ పోజిషన్‌లో ఉన్నందున ఉట్నూర్‌లో ప్రసవం పోయడం కష్టమనిభావించి ఆదిలాబాద్‌లోని రిమ్స్‌కు తీసుకువెళ్లాలని సూచిచి 108 అంబులెన్స్‌లో పంపించారు. ఉట్నూర్ నుంచి ఆదిలాబాద్ వెళ్తుండా మార్గమధ్యంలో ఏంద సమీపంలో నొప్పులు అధికం కావడంతో బాధితురాలు మరియు వారి బంధువులు ఆందోళనకు గురి అయ్యారు. వెంటనే ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ విజయ్‌కుమార్ బాధితురాలికి మనోధైర్యాన్ని కల్పించి 108 వాహనంను రోడ్డు పక్కకు ఆపి చాకచక్యంగా పురుడు పోశాడు. జన్మించిన ఇద్దరు ఆడ కవల పిల్లలు, తల్లి ఆరోగ్యంగా ఉన్నారని, సోనుబాయి కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తూ 108 సిబ్బంది విజయ్ మరియు పైలెట్ రవీందర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఇంద్రవెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తరలించి అక్కడి డాక్టర్స్ సలహా మేరకు ఆదిలాబాద్ ఆసుపత్రికి బాలింతను కవల పిల్లలను తరలించారు.

రిజర్వేషన్ల ప్రకటనతో నేతల తల రాతలు తారుమారు

బోథ్,సెప్టెంబరు27(ఆంధ్రజ్యోతి):బోథ్‌సోనాల మండలాలలో జడ్పీటీసీ రిజర్వేషన్ల వివరాలు వెల్లడితో పాతతరం నాయకులు రాజకీయాలకు దూరం కానున్నారు. అయితే ఎన్నోఆశలతో బోథ్, సోనాల మండలాలలో వివిధ పదవులు అనుభవించిన వారు రాజకీయంగా మరింత ఎదగాలన్న దృక్పథంతో ప్రజల్లో పలు సేవా కార్య క్రమాలు చేస్తూనే ముందుకు వెళుతున్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు తమకు మళ్లీ పట్టం కడతారని భావించిన నాయకులంతా సేవా కార్యక్రమాలలో మునిగిపోయారు. అయితే ఆకస్మికంగా అనుకోని రీతిలో రిజర్వేషన్లలో మార్పులు చోటు చేసుకోవడం ఫలితంగా మొన్నటి వరకు ఆయా మండలాల్లో పట్టు సాధించుకున్న నాయకులకు రిజర్వేషన్ల వివరాలు తీవ్ర నిరాశ నిస్పలకు గురయ్యారు.

బోథ్, సోనాల జడ్పీటీసీలు ఎస్టీలకే

బోథ్‌జడ్పీ స్థానం ఎస్టీజనరల్‌కు కేటాయించడంతో మొన్నటి వరకుఆశలతో ఉన్న కాంగ్రెస్, బీఆర్ఎస్,బీజేపీనాయకులు రిజర్వేషన్ల ప్రకటనతో ఇక తాము రాజకీయాలకు కొంతకాలం దూరంగా ఉండటమే మంచిదని భావిస్తున్నారు. సోనాల జడ్పీటీసీ స్థానం ఎస్టీమహిళ కేటాయించగా బోథ్ జడ్పీటీసీ స్థానం ఎస్టీజనరల్ కేటాయించారు.అయితే ఆయాస్థానాలపై ఆశతో ఉన్న రాజకీయ పక్షాల నాయకులు రిజర్వేషన్ల ప్రకటన తో డీలా పడిపోయారు అయితే భవిష్యత్తులో అవకాశాలు కలిసి వస్తే కీలకమైన పార్టీ పదవులను దక్కించు కోవాలన్న దృక్పథంతో నాయకులు ఉన్నట్లు సమాచారం లేకుంటే రెండు సంవత్సరాల తర్వాత అధికారంలో ఉంటే నామినేటెడ్ పదవులు అయినా దక్కుతాయని నాయకులు పేర్కొంటున్నారు.కాగా కొంతమంది నాయకులు ఇప్పటినుండే భవిష్యత్తుప్రణాళికలను రూపొందించుకుంటున్నారు.

పోటీకి సిద్ధమై చేసేది లేక నేతల సైలెన్స్

బోథ్, సోనాల మండలాల నుంచి అధికార ప్రతిపక్ష పార్టీలలో జడ్పీటీసీ స్థానానికి తీవ్రమైన పోటీ ఉండేది. బోథ్ జడ్పీటీసీ స్థానానికి కాంగ్రెస్ పార్టీ నుంచి ఆత్మ చైర్మన్ రాజు యాదవ్‌తో పాటు సహకార సంఘం డైరెక్టర్ ఉమేష్ చట్లతో పాటు మరికొంతమంది కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోటీకిసిద్ధమయ్యారు.బీఆర్ఎస్ పార్టీ నుంచి మండలానికి చెందిన ఆ పార్టీ సీనియర్ నాయకులు పోటీకి సమయత్తమయ్యారు. ఇక సోనాల మండలం నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున స్వర్గీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు తుల సుభాష్ కుమారుడు తుల అరుణ్ పోటీకి సిద్ధపడగా బీఆర్ఎస్ పార్టీ నుంచి మాజీ ఎంపీపీ తులా శ్రీని వాస్ సైతం పోటీకి సిద్ధపడ్డారు. బీజేపీ నుంచి మాజీ దక్షిణ మధ్య రైల్వే బోర్డు సభ్యులు జీవి రమణ పోటీ రెడీగా ఉన్నానని పేర్కొన్నారు.

ఎమ్మెల్యేకు తగ్గిన తలనొప్పి

నియోజకవర్గ పరిధిలో కొన్ని మండలాల్లో తాము జడ్పీటీసీగా బరిలో దిగుతామని ఎమ్మెల్యే జాదవ్ అనిల్ ముందు తమ పేరును పరిశీలించాలని కొంతమంది నాయకులు ఇప్పటికే తెలిపారు. ప్రతి మండలంలో టీఆర్ఎస్ నుంచి ఇద్దరు ముగ్గురు నాయకులు జడ్పీటీసీ స్థానానికి రేసులో ఉండడంతో ఎమ్మెల్యే టికెట్ ఎవరికీ ఇవ్వాలనేది తలనొప్పిగా మారింది. కొన్ని స్థానాలు రిజర్వుడు కావడంతో ఎమ్మెల్యేలు సైతం ఊపిరి పీల్చుకున్నారు.

సమ్మక్క సారక్క స్ఫూర్తితో ఉద్యమం

- భారీ వర్షంలోనూ కదం తొక్కిన జనం
- స్థానిక ఎన్నికల్లో ఎస్టీ సర్టిఫికెట్లు ఇస్తే ఎన్నికలు బహిష్కరిస్తాం



భీంపూర్‌లో పాదయాత్ర చేస్తున్న ఆదివాసీ నాయకులు

భీంపూర్ సెప్టెంబరు27(ఆంధ్రజ్యోతి): సమ్మక సారక్కల స్ఫూర్తితోనే ఉద్యమం కొనసాగిస్తామని తుడం దెబ్బ రాష్ట్ర కార్య నిర్వహక అధ్యక్షుడు గోడం గణేష్, తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు పెందుర్ దాడిరావులు అన్నారు. వారుశనివారం భీంపూర్ మండలంలోని గోనమోడ్ నుంచి మండల కేంద్రం భీంపూర్ వరకు జోరువానలో ఆదివాసీ మహిళలు, పురుషులతో కలసి మహా పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చట్టబద్దత లేని లంబాడాలకు ఎస్టీజాబితా నుంచి తొలగించే వరకు ఉద్యమం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. వారికి ఎస్టీ సర్టిఫికెట్ అందిస్తే ఎన్నికలను బహిష్కరిస్తామని హెచ్చరించారు.అక్రమవలసలు వచ్చినలంబాడాలు రిజర్వేషన్‌ల దోపిడీ చేస్తున్నారని వారు పేర్కొన్నారు.లంబాడలకు ఎస్టీ రిజర్వేషన్‌లు ఉంటే నిజమైన ఆదివాసులకు మనుగడ ఉండ దని వారన్నారు. ఆదివాసీలోని తొమ్మిది తెగలు ఇంకా అభివృద్ధికి దూరంగానే ఉన్నాయన్నారు.ప్రభుత్వ కార్యాలయాలో, రాజకీయా ల్లో కూడా రిజర్వేషన్‌ల మూలంగా లంబాడాలే ఉన్నారని పేర్కొ న్నారు.అనంతరం వారు తహసీల్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కుడ్మెత సంతోష్, మాజీ సర్పంచులు మాడ విఠింబాజీ, శంకర్, మాణిక్ రావు, అనిల్, నాయకులు వైద్యనాథ్, సోయం కాంతారావ్, రామేశ్వర్, వినోద్, సీడం పురుషోత్తం,అమృత్,అన్నుపటేల్, సురేష్ పాల్గొన్నారు.

కేలాపూర్ పాదయాత్ర

ఆదిలాబాద్ రూరల్, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి):జైమాతాది నినాదాలతో ఆదిలాబాద్ పట్టణ ప్రధాన వీధులు మారుమోగాయి. జిల్లా కేంద్రం నుంచి మహారాష్ట్రలోని ప్రసిద్ధ కేలపూర్ జగదాంబా మాత ఆలయం వరకు ప్రతి ఏడాది భక్తులు పాదయాత్రగా వెళ్తున్న నేపథ్యంలో ఈ సంవత్సరం శనివారం పాదయాత్రను ప్రారంభించారు. దాదాపు నలభై ఒక్క కిలోమీటర్ల దూ రం వరకు భారీ సంఖ్యలో భక్తులు పాదయాత్రగా వెళ్లి అమ్మవారిని దర్శిం చుకోనున్నారు.ఈ మేరకు స్థానిక రాణి సతీజీ ఆలయం నుంచి పాదయాత్ర ప్రారంభం కాగా... ముందుగా ఆలయం లో ప్రత్యేక పూజలు జరిపారు. డీఎస్పీ జీవన్ రెడ్డి, హిందు ఉత్సవ సమితి అధ్యక్షుడు హన్మాండ్లు, డాక్టర్ ప్రఫుల్ వజే, రాళ్లబండి మహేందర్, బండారి దేవన్నతోపాటు పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొని పాదయాత్రను ప్రారంభిచారు. కాషాయ జెండాలను చేత పట్టుకుని భక్తులు పాదయాత్రలో పాల్గొనగా.. జై మాతాది నినాదాలతో ప్రధాన వీధులు మారుమోగాయి.

ప్రజా సమస్యలపై ప్రభుత్వాల నిర్లక్ష్యం సరికాదు

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

ఆదిలాబాద్ రూరల్, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పోరాటంలో ముందుండి నడిచే సీపీఎం పార్టీ అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వేస్లీ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో సీపీఎం జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ముందుగా పార్టీ సీనియర్ నాయకులు లంకారాఘవులు జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ముఖ్య వక్తలు ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ బిల్లు అసెంబ్లీలో తీర్మాణం చేసి కేంద్రానికి పంపితే ఇప్పటివరకు దానిని ఆమోదించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని, ఇది బీసీలను బీజేపీపార్టీ అవమానించడమే అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ విమర్శించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఎం స్వతంత్రం గా పోటీ చేస్తుందని వెల్లడించారు. కేంద్రం లోని నరేంద్ర మోడీ ప్రభుత్వం జీఎస్‌టీ తగ్గింపు పేరుతో ఉత్సవాలు చేయడం విడ్డురంగా ఉందని ఏద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవికుమార్, రాష్ట్ర నాయకుమి శోభన్, కోట రమేష్, జిల్లా కార్యదర్శి మల్లేష్, కార్యదర్శి వర్గ సభ్యులు లంకా రాఘవులు, పూసం సచిన్,కిరణ్,సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

భీంపూర్:ఎనిమిదేళ్లగా పరిహారం కోసం ఎదురుచూస్తున్న భూ నిర్వాసితుల రైతులకు ఇప్పటి వరకు పరిహారం చెల్లించలేదు అని వెంటనే పరిహారం చెల్లించాలని లేనిపక్షంలో ప్రగతి భవన్‌ను ముట్టడించి అక్కడే బైఠాయిస్తామని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఆయన శనివారం సీపీఎం జిల్లా కార్యదర్శి దర్శనల మల్లేష్, నాయకులతో కలిసి పిప్పల్కోటి రిజర్వాయర్ ప్రాంతాన్ని పరిశీలించారు. దీనితో ఆ రైతు భూమిని అమ్ముకోవడానికి కానీ సాగు చేసుకోడానికి అవకాశం లేకుండా చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీ ఎం కార్యవర్గ సభ్యులు బండారు రవికిరణ్, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షు డు శోభన్, యువజన సంఘం రాష్ట్రఅధ్యక్షుడు రమేష్,సిపిఎం సీనియర్ నాయకులు లంక రాఘవులు, బండి దత్తాత్రి,, కిరణ్, సచిన్, భూ నిర్వాసితుల సంఘం నాయకులు షేక్ నసీరుద్దీన్, రైతులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
నిర్మల్ జిల్లా వార్తలు
8
ఆదివారం 28 సెప్టెంబరు 2025





వైభవంగా దేవీ నవరాత్రులు

● కాత్యాయని రూపంలో అమ్మవారు

బాసర, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆరవ రోజయిన శనివారం, అమ్మవారు కాత్యాయని దేవి అలంకారంలో భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు పొరుగున ఉన్న మహారాష్ట్ర నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. 251 మంది చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు.

వేడెక్కిన రాజకీయం..

నర్సాపూర్(జి), సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి నూతన మండల కేంద్రంలో పర్యటించారు. మండల మాజీ జడ్పీపీసీ అరుగుమీది చిన్న రామయ్య నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాబోయే ఎన్నికల దృష్ట్యా ఈ పర్యటన అత్యంత కీలకమైందిగా భావిస్తున్నారు. మాజీ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి క్షేత్రస్థాయి నాయకులతో ప్రత్యేకంగా సమావేశమై ఎన్నికల వ్యూహాలపై చర్చించారు. తమ హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు గుర్తు చేయాలని, పార్టీ కేడర్‌ను క్రియాశీలం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికల కోడ్ రాకముందే మాజీ మంత్రి చురుగ్గా పర్యటనలు చేస్తుండటంతో నూతన మండల కేంద్రంలో రాజకీయం వేగంగా వేడెక్కుతోంది.

స్థానిక సంస్థల

రిజర్వేషన్ల ఖరారు

● కలెక్టరేట్‌లో లక్కీడ్రా



నిర్మల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో లక్కీడ్రా నిర్వహిస్తున్న కలెక్టర్

నిర్మల్, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): నిర్మల్ జిల్లాలో నిర్వహించబోయే స్థానిక సంస్థల ఎన్నికల స్థానాల రిజర్వేషన్ల ఖరారుకు శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో లక్కీ డ్రా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాలకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా, జనరల్ రిజర్వేషన్లను ఖరారు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం పూర్తి స్థాయి పారదర్శకతతో రిజర్వేషన్ ప్రక్రియ జరిపామని తెలిపారు. జిల్లాలోని 18 జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాల రిజర్వేషన్లను 2011 జనాభా ప్రాతిపదికన ఎస్సీ, ఎస్టీ వాటాలను నిర్ణయించగా, బీసీ రిజర్వేషన్లను రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనల ప్రకారం కేటాయించామన్నారు. మొత్తం ప్రక్రియ వీడియో రికార్డింగ్ మధ్యన, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పూర్తిగా నిబంధనలకు అనుగుణంగా కొనసాగిందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ లక్కీ డ్రా కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సాంకేత్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, జడ్పీ సీఈవో గోవింద్, డిప్యూటీ సీఈవో శంకర్ పాల్గొన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో హాజరై రిజర్వేషన్ల ఖరారును పరిశీలించారు.

నిర్మల్.. బీసీ జనరల్



జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం ఇదే

నిర్మల్, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా నిర్మల్ జిల్లా పరిషత్ చైర్మన్ పదవి బీసీ జనరల్‌కు రిజర్వేషన్ ఖరారైంది. నిర్మల్ జిల్లాలో ఉన్న 18 జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలకు, 18 మండల పరిషత్ అధ్యక్ష స్థానాలకు రిజర్వేషన్లు ఖరారయ్యాయి. అందిన సమాచారం మేరకు ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో మేరకు బీసీలకు భారీగానే స్థానాలు కేటాయించారు. అయితే ఇంకా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ రిజర్వేషన్ ఖరారు ప్రకటించలేదు. అనేక మంది నేతలు ఆశలు పెట్టుకున్న పలు మండలాల జడ్పీటీసీ, ఎంపీపీల రిజర్వేషన్లు తారుమారయ్యాయి. దీంతో రాజకీయ భవిష్యత్తుపై ఆశలు పెట్టుకున్న అనేక మంది సీనియర్లకు ఈ రిజర్వేషన్లు నిరాశను కలిగించాయి.

జిల్లాలో జడ్పీటీసీ రిజర్వేషన్ల వివరాలు

బాసర - బీసీ మహిళ
తానూర్ - ఎస్సీ జనరల్
భైంసా - ఎస్సీ మహిళ
లక్ష్మణచాంద - ఎస్సీ జనరల్
సోన్ - బీసీ మహిళ
కుంటాల - బీసీ జనరల్
ముథోల్ - బీసీ మహిళ
ఖానాపూర్ - ఎస్టీ జనరల్
నర్సాపూర్(జి) - బీసీ మహిళ
లోకేశ్వరం - బీసీ జనరల్
సారంగాపూర్ - ఎస్టీ మహిళ
దస్తురాబాద్ - బీసీ జనరల్
కుబీర్ - జనరల్
దిలావర్‌పూర్ - జనరల్ మహిళ
కడెం - ఎస్టీ జనరల్
మామడ - జనరల్
పెంబి - జనరల్ మహిళ
నిర్మల్ రూరల్ - బీసీ జనరల్

మండల ప్రజా పరిషత్ అధ్యక్ష స్థానాలు..

బాసర - ఎస్సీ జనరల్
తానూర్ - జనరల్
భైంసా - ఎస్సీ మహిళ
కుబీర్ - ఎస్టీ జనరల్
కుంటాల - జనరల్ మహిళ
లోకేశ్వరం - బీసీ జనరల్
నర్సాపూర్(జి) - బీసీ జనరల్
దిలావర్‌పూర్ - బీసీ జనరల్
సారంగాపూర్ - ఎస్టీ జనరల్
నిర్మల్ రూరల్ - బీసీ మహిళా
సోన్ - బీసీ జనరల్
లక్ష్మణచాంద - ఎస్సీ జనరల్
మామడ - జనరల్
ఖానాపూర్ - బీసీ మహిళ
పెంబి - జనరల్ మహిళ
కడెం - ఎస్టీ మహిళ
దస్తురాబాద్ - బీసీ మహిళ
ముథోల్ - బీసీ మహిళ



మామడ మండలంలోని వాస్తాపూర్ జలపాతం వద్ద పర్యాటకుల సందడి

కనువిందు చేస్తున్న

వాస్తాపూర్ జలపాతం

మొదలైన పర్యాటకుల తాకిడి

నిర్మల్, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని కడెం ప్రాజెక్టు, నైజం కాలంలో నిర్మించిన సదర్మాట్, మామడ మండలంలోని వాస్తాపూర్ జలపాతం కనువిందు చేస్తున్నాయి. దీంతో పర్యాటకుల తాకిడి మొదలైంది.

అనునిత్యం వర్షాలతో రైతుల ఆందోళన

జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రధాన పంటలు దెబ్బతినడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇదిలా ఉండగా జిల్లా సగటు వర్షపాతం 12.3 మిల్లీ మీటర్లు నమోదు కాగా, జిల్లాలో అత్యధికంగా 27.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. జిల్లాలోని ప్రధాన సాగునీటి ప్రాజెక్టులైన కడెం, గడ్డెన్న వాగు ప్రాజెక్టులకు ఎగువ ప్రాంతాల నుంచి వరద నీటి ప్రవాహం కొనసాగుతుంది. కడెం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 4.698 టీఎంసీలు కాగా, నీటి నిల్వ సామర్థ్యం 4.197 టీఎం సీలుగా ఉంది. ప్రాజెక్టు ఎగువ ప్రాంతం నుంచి 7,761 క్యూసెక్కుల వరద నీరు రాగా, ఒక వరద గేటు ఎత్తి దిగువనున్న గోదావరిలోకి 4,483 క్యూ సెక్కుల వరద నీటిని వదులు తున్నారు. అలాగే గడ్డెన్న వాగు ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 1.83 టీఎంసీలు కాగా, ప్రస్తుత నీటి నిల్వ సామర్థ్యం 1.713 టీ ఎంసీలుగా ఉంది. ప్రాజెక్టు ఎగువ ప్రాంతం నుంచి 6 వేల క్యూసెక్కుల వరద నీరు రాగా, రెండు వరద గేట్లు ఎత్తి దిగువనున్న సుద్ద వాగులోకి 13,116 క్యూసెక్కుల వరద నీటిని వదులుతున్నారు.

విశ్రాంత ఉపాధ్యాయుడికి ఎలక్షన్ డ్యూటీ

● అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పట్టిన ఆర్డర్



విశ్రాంత ఉపాధ్యాయుడికి ఇచ్చిన ఎలక్షన్ డ్యూటీ ఆర్డర్ కాపీ

దిలావర్‌పూర్, సెప్టెంబరు 27(ఆంధ్రజ్యోతి) : స్థానిక ఎన్నికల విధులు నిర్వహించాలని ఓ విశ్రాంత ఉపాధ్యాయుడికి ఎలక్షన్ ఆర్డర్ ఇచ్చిన ఉదంతం చర్చనీయాంశమైంది. వివరాల్లోకి వెళ్తే పి.లక్ష్మణ్ అనే ఉపాధ్యాయుడు దిలావర్‌పూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో పనిచేస్తూ ఏడాదిన్నర క్రితం రిటైర్మెంట్ అయ్యారు. అయితే సదరు విశ్రాంత ఉపాధ్యాయుడికి ఆర్డర్ నెంబర్ 05/2024, తేదీ 26.09. 2025తో ఉత్తర్వులిస్తూ, వార్డు మెంబర్స్, సర్పంచ్ ఎన్నికల ప్రెసిడింగ్ ఆఫీసర్‌గా నియమించారు.



మొలకలు వచ్చిన మొక్కజొన్న కంకిని పరిశీలిస్తున్న మహేశ్వర్‌రెడ్డి

రైతులను ఆదుకునేందుకు కృషి చేస్తా

● ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

లక్ష్మణచాంద, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : అకాల వర్షాలు, వరదల వలన పంటలను నష్టపోయిన రైతులను ఆదుకోవటం కోసం నా వంతు కృషి చేస్తానని నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం మండలంలో పర్యటించిన ఆయన చామన్‌పెల్లి గ్రామంలో తడిసిన మొక్కజొన్నను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడారు. నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం చెల్లించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తానన్నారు. అనంతరం చింతల్‌చందా గ్రామంలో గల శ్రీశ్రీ వరసిద్ధి వినాయక ఆలయం వద్ద రూ. 38 లక్షల నిధులతో నూతనంగా నిర్మించే మండపానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు డి.ముత్యంరెడ్డి, సరికెల గంగన్న, అడ్వాల రమేష్, సురకంటి ముత్యం రెడ్డి, బాపురెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు గాండ్ల చిన్నయ్య, మాజీ సర్పంచ్‌లు కమల్‌కోట వెంకట్ రెడ్డి, అయిండ్ల శ్రీధర్ రెడ్డి, ఎంపీటీసీలు పడిగెల సురేష్, ఓస రాజు, తిప్పని రాజేశ్వర్, నాయకులు సంతసాగర్ రెడ్డి, చిన్న మల్లయ్య, రవీందర్ గౌడ్, నర్సాగౌడ్, స్కైలాబ్, చిన్న రాజారెడ్డి లింగారెడ్డి ఉన్నారు.

ఆలయ అభివృద్ధి పనులకు భూమి పూజ

నిర్మల్ టౌన్, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ పట్టణంలోని విశ్వనాథ్‌పేట్ కాలనీలో రూ. 22.70 లక్షలతో శ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామివారి ఆలయ అభివృద్ధి పనులకు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి భూమి పూజ చేశారు. ముందుగా వీరబ్రహ్మేంద్ర స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాంనాథ్, సత్యనారాయణ గౌడ్, మేడిసెమ్మె రాజు, పట్టణ బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

నిర్మల్ టౌన్: నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఇందులో నిర్మల్ పట్టణం, నిర్మల్ రూరల్, లక్ష్మణచాంద, మామడ మండలాలకు చెందిన 177 మంది లబ్ధిదారులకు రూ. 45,88,500ల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా, పట్టణ, మండల నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

బీరప్ప మందిరం నిర్మాణానికి..

దిలావర్‌పూర్, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో రూ. 20 లక్షలతో బీరప్ప ఆలయ నిర్మాణానికి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి శనివారం భూమి పూజ చేశారు. అనంతరం గ్రామ శివారులోని ఎల్లమ్మ ఆలయానికి చేరుకొని ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాంనాథ్, సత్యనారాయణ గౌడ్, డి.ముత్యం రెడ్డి, వీరేష్, మండల అధ్యక్షులు నర్సారెడ్డి, నాయకులు శైలేశ్వర్ పాల్గొన్నారు.

ఆర్‌వో, ఏఆర్‌వోలకు శిక్షణ

ఖానాపూర్, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో శనివారం ఖానాపూర్‌లో ఆర్‌వో, ఏఆర్‌వోలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నిర్వహించాల్సిన విధుల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోలు రమాకాంత్, రమేష్, సునీత, ఎంపీవోలు చిక్యాల రత్నాకర్ రావు, అనిల్, కవిరాజ్, రమేష్ రెడ్డి, విద్యాశాఖ సమన్వయకర్తలు లింబాద్రి, లక్ష్మారెడ్డి, వినోద్ సహా పలువురు మాస్టర్ ట్రైనర్స్ పాల్గొన్నారు.

పోలీసులు అప్రమత్తంగా ఉండాలి

» జిల్లా ఎస్పీ జానకి షర్మిల దిశానిర్దేశం
» గంగనీళ్ల జాతరకు పటిష్ట భద్రత



జాతర ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్పీ జానకి షర్మిల, ఏఎస్పీ రాజేష్ మీనా

దిలావర్‌పూర్, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): సాంగ్వి, దిలావర్‌పూర్‌లలో జరిగే అడెల్లి పోచమ్మ గంగనీళ్ల జాతరలో పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ జానకి షర్మిల అన్నారు. శనివారం సాంగ్విలో భద్రతను పర్యవేక్షించే పోలీస్ అధికారులు, పోలీసుల సమావేశంలో ఆమె మాట్లాడారు. పోచమ్మ వారి ఆభరణాల శుద్ధి కార్యక్రమం సాంగ్వి గ్రామ శివారులో ఉన్న గంగ పోచమ్మ గుడి వద్ద గోదావరి జలాలతో ఆభరణాలను శుద్ధి చేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జాతరకు ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో రానున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. శుద్ధి చేసిన ఆభరణాలు సారంగాపూర్ మండలంలోని అమ్మవారి దేవస్థానం చేరే వరకు ప్రతి దశలో భద్రత ఏర్పాట్లు పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. ఆభరణాలు శుద్ధి చేసే గోదావరి ఘాట్ వద్ద వరద నీరు ఎక్కువగా ఉన్నందున పటిష్టమైన బారికేడ్లను ఏర్పాటు చేయాలని సూచించారు. జాతర ప్రాంగణంతో పాటు ప్రధాన రహదారులు, గుడి పరిసర ప్రాంతాలలో పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించాలన్నారు. సీసీ కెమెరాలు, చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలని, పోలీస్ సిబ్బంది పెట్రోకార్‌లో భద్రతను పర్యవేక్షిస్తారన్నారు. ఆభరణాలు తరించే మార్గంలో ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్ సౌకర్యం, అత్యవసర వైద్య సహాయం వంటి చర్యలు అమలు చేయనున్నట్లు ఎస్పీ వెల్లడించారు. మహిళా భక్తుల భద్రత కోసం శివంగి దళాన్ని రంగంలోకి దించినట్లు ఎస్పీ చెప్పారు. జాతరకు వచ్చే భక్తులకు ఎస్పీ ప్రత్యేక సూచనలు చేశారు. ముఖ్యంగా భక్తులు జాతర మార్గంలో, ఆలయ ప్రాంగణంలో పలు జాగ్రత్తలు పాటించాలన్నారు. అనుమానాస్పద వ్యక్తులు సంచరించే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలన్నారు. ఒక వేళ ఎవరైనా అనుమానాస్పదంగా ఉన్నట్లు భక్తులు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిలతో పాటు నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీనా, ఇన్స్‌పెక్టర్లు మల్లేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి రాజీనామా

● ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరిన మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్



పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

నిర్మల్ టౌన్, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలో కాంగ్రెస్ పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీకి చెందిన మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ తోట సురేందర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీజేపీ నాయకులు సుంకరి సాయి, తాజా మాజీ కౌన్సిలర్లు నరేందర్, నవీన్, సాదం అరవింద్, భూపతి రెడ్డి, నాయకులు నారాయణ రెడ్డి, ఆనంద్, నరేష్, శ్రావణ్, గంజి రాజు, భరత్, ఒడ్నాల రాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఆశావహుల్లో ఆనందం



దస్తురాబాద్ గ్రామ పంచాయతీ కార్యాలయం

దస్తురాబాద్, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : మండల పరిషత్, గ్రామ పంచాయతీలు, మున్సిపల్ ఎన్నికల దిశగా రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల రిజర్వేషన్లను ఖరారు చేసింది. దీంతో ఎన్నో రోజులుగా ఉత్కంఠగా ఎదురుచూస్తున్న ఆవావాహుల్లో ఆనందం వ్యక్తమవుతోంబది. రిజర్వేషన్ల ప్రకనటతో గ్రామ గ్రామాల్లో రాజకీయ చర్చలు మళ్లీ వేడెక్కాయి. కొన్ని నెలలుగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏ వర్గానికి ఎలాంటి రిజర్వేషన్లు ఉంటాయో అనే ఆసక్తి అభ్యర్థుల్లో నెలకొంది. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళల రిజర్వేషన్ లెక్కలు ఖరారవ్వడంతో పలువురు స్థానిక నేతలు తమ ప్రణాళికలను వేగవంతం చేయడం మొదలు పెట్టారు. తమకు అనుకూలంగా సీట్లు రిజర్వ్ కావడంతో వారిలో ఉత్సాహం వెల్లివిరుస్తోంది. పలు మండలాల్లో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలు రిజర్వేషన్ ప్రకారం మారిపోవడంతో కొందరికి నిరాశ నెలకొన్నా, అనేక మందికి ఇది కొత్త అవకాశాలు తెచ్చిపెట్టింది. ఎక్కడెక్కడో కుటుంబాల్లోనే కొత్త వారసుల పేర్లు వినిపిస్తున్నాయి. రిజర్వేషన్ సదుపాయంతో మహిళలకు పోటీ అవకాశం దక్కడంతో పల్లెల్లో రాజకీయ సమీకరణాలు మారే అవకాశముంది. రిజచర్వేషన్ల ఖరారుతో ఇకపై స్థానిక సంస్థల ఎన్నిక్ల సమర రంగం సిద్ధమవుతోందని గ్రామాల్లో చర్చలు జరుగుతున్నాయి.

బతుకమ్మతో మహిళల్లో చైతన్యం

● నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీనా

ఖానాపూర్, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : బతుకమ్మతో మహిళల్లో మరింత ఐక్యత పెరుగుతుందని నిర్మల్ జిల్లా ఏఎస్పీ రాజేష్ మీనా అన్నారు. శనివారం రాత్రి శ్రీరామ్‌నగర్ కాలనీలో నిర్మల్ పోలీస్... మీ పోలీస్ కార్యాలయంలో భాగంగా నిర్వ హించిన కమ్యూనిటీ బతుకమ్మ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు.

మహాగాం పీహెచ్‌సీలో ..

భైంసా రూరల్: మండలంలోని మహాగాం పీహెచ్‌సీ లో బతుకమ్మ సంబరాలు శనివారం ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ పండుగను పురస్కరించుకొని తీరొక్క పూలతో బతుకమ్మ పేర్చారు.

కుంటాల: కల్లూరు వాసవి విద్యాసంస్థల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినిలు, ఉపాధ్యాయులు పాల్గొని రంగు రంగుల పూలతో బతుకమ్మ ఆడారు.

నిర్మల్ చైన్‌గేట్: బతుకమ్మ పండుగ వేడుకలు శనివారం నిర్మల్ పట్టణం శాస్త్రినగర్‌లోని అల్లోల వినోదమ్మ మురళీధర్ రెడ్డి నివాసంలో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాకాల ఫౌండేషన్ చైర్మన్ పాకాల రాంచందర్ పాల్గొని బతుకమ్మ ఆడారు.



ఖానాపూర్‌లో బతుకమ్మ కార్యక్రమానికి హాజరైన ఏఎస్పీ



కల్లూరు వాసవి విద్యాసంస్థల ఆధ్వర్యంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



ఒమాన్ దేశంలో బతుకమ్మతో మహిళలు

ఒమాన్‌లో బతుకమ్మ దశాబ్ది సంబరాలు

ఖానాపూర్: ఒమాన్ దేశంలో ఇండియన్ సోషల్ క్లబ్ ఒమాన్ తెలంగాణ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి బతుకమ్మ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు శనివారం ఖానాపూర్‌కు చెందిన ఒమాన్ తెలంగాణ సమితి కన్వీనర్ గుండేటి గణేష్ ఆంధ్రజ్యోతికి ఫోన్ ద్వారా వివరాలు వెల్లడించారు. ఒమాన్‌లోని ఆల్ అమలు క్లబ్ గలలో నిర్వహించిన ఈ వేడుకలకు ఒమాన్‌లోని తెలంగాణ వాసులంతా పెద్ద ఎత్తున తరలివచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఒమాన్ తెలంగాణ సమితి కో కన్వీనర్ నూనె లక్ష్మణ్, కోర్ కమిటీ, జాయింట్ కమిటీ సభ్యులు పాల్గొన్నట్లు పేర్కొన్నారు.



కోండ్ర రేఖా రమేష్, మాజీ ఎంపీపీ

నర్సాపూర్(జి) బరిలో కోండ్ర దంపతులు

నర్సాపూర్(జి), సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి) : స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో రిజర్వేషన్ల రోటేషన్ కారణంగా నర్సాపూర్(జి) మండలంలో ప్రముఖ నాయకులు అయిన కోండ్ర రేఖా రమేష్ దంపతులు ఇద్దరూ ఏకకాలంలో పోటీ చేస్తున్నారు. గతంలో ఎంపీపీగా పని చేసిన రేఖా రమేష్‌కు జడ్పీటీసీ స్థానం బీసీ మహిళకు రిజర్వ్ కావడంతో ఆమె ఆ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. కోండ్ర రమేష్ ఎంపీపీ స్థానం బీసీ మహిళలకు మారడంతో ఆయనకు అనుకూలంగా ఉన్న ఎంపీటీసీ స్థానం బీసీ జనరల్‌కు కేటాయించబడింది. దీంతో ఆయన ఎంపీటీసీగా బరిలో ఉన్నారు. ఈ రిజర్వేషన్ల పుణ్యమా అని దంపతులిద్దరికీ ఒకేసారి కీలక పదవులకు పోటీ చేసే అవకాశం లభించింది. ఈ మార్పుల ద్వారా మండలంలో బీసీ వర్గానికి జడ్పీటీసీ సహా సర్పంచ్ స్థానాల్లో (3 నుంచి 7కు) ప్రాధాన్యం గణనీయంగా పెరిగింది.

ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్‌ల రిజర్వేషన్ జాబితాలు

లక్ష్మణచాంద, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): మండలంలో అత్యున్నత పదవులైన ఎంపీపీ, జడ్పీటీసీలు ఎస్సీలకే దక్కనున్నా యి. ప్రభుత్వం వెల్లడించిన రిజర్వేషన్ వివరాల జాబితాలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. దీని ప్రకారం జడ్పీటీసీ పదవితో పాటు ఎంపీపీ పదవి కూడా ఎస్సీ జనరల్‌కు కేటాయించినట్లు తెలిసింది. అలాగే ఎంపీటీసీ రిజర్వేషన్ వివరాలు కూడా ఇలా ఉన్నాయి. లక్ష్మణచాంద 1 (ఎస్సీ జనరల్), లక్ష్మణచాంద 2 (జనరల్ మహిళ), పీచర (ఎస్సీ మహిళ), మల్లాపూర్ (బీసీ జనరల్), రాచాపూర్ (బీసీ జనరల్), వడ్యాల్ (బీసీ మహిళ), పార్‌పెల్లి (జనరల్), నర్సాపూర్(డబ్ల్యూ) (బీసీ మహిళ), చామన్‌పెల్లి (జనరల్)గా కేటాయించబడ్డాయి. అలాగే సర్పంచ్ రిజర్వేషన్స్‌కు సం బంధించి బాబాపూర్ (ఎస్టీ జనరల్), ధర్మా రం (ఎస్సీ జనరల్), పొట్టపెల్లి(కే) (ఎస్సీ జనరల్), తిరుపెల్లి (ఎస్సీ మహిళ), చామన్‌పెల్లి (బీసీ మహిళ) చింతల్‌చందా (బీసీ జనరల్), లక్ష్మణచాంద (బీసీ మహిళ), మునిపెల్లి (బీసీ జనరల్), నర్సాపూర్(డబ్ల్యూ) (బీసీ జనరల్), న్యూ కంజర్ (బీసీ జనరల్), వడ్యాల్ (బీసీ మహిళ), బోరిగాం (జనరల్), రాచాపూర్ (జనరల్), కనకాపూర్ (జనరల్), మల్లాపూర్ (జనరల్ మహిళ), పార్‌పెల్లి (జనరల్ మహిళ), పీచర (జనరల్ మహిళ)గా కేటాయించబడ్డాయి. ఈ ప్రకటనతో గ్రామాల్లో రాజకీయ సందడి ప్రారంభమైంది.